

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 155 | శనివారం 15 నవంబరు 2025 | పేజీలు : 08 | వెల రూ.6.50

# మళ్లీ ఎన్‌డీఏ

## బీహార్‌లో కొనసాగిన నితీష్ హవా



**బీహార్, సూర్యవాస్తవం:** బీహార్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో అధికార బిజెడి నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమి మళ్లీ విజయం సాధించింది. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ హవా కొనసాగింది. ఆర్‌జెడి నేతృత్వంలోని ప్రతిపక్ష మహాగట్బంధన్‌కు ఈ ఎన్నికల్లోనూ ఎదురుదెబ్బ తగిలింది. 243 అసెంబ్లీ నియోజకవర్గాలున్న బీహార్ శాసనసభకు రెండు దశల్లో పోలింగ్ నిర్వహించగా..శుక్రవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి ఫలితాలు విడుదల

- మిగతా 2లో..

# కాంగ్రెస్ ఘన విజయం

**తెలంగాణ , సూర్యవాస్తవం:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థిపై 25 వేల ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఓట్ల లెక్కింపు తొలి రౌండ్ నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది.

2 లో



## సింగపూర్‌ను తలపించేలా

# అమరావతి

- ఇన్నోవేటివ్ ప్రాజెక్టుల్లో ఆ దేశంతో కలిసి పనిచేస్తాం
- సింగపూర్ బృందంతో ఎంఒయు నేపథ్యంలో చంద్రబాబు




**విశాఖ పట్టణం, సూర్యవాస్తవం:** సింగపూర్‌ను తలపించేలా అమరావతిని నిర్మించి అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సింగపూర్ ప్రభుత్వం, కంపెనీలు ఇన్నోవేటివ్ ఆలోచనలతో పరిశ్రమలను నడిపిస్తాయని, అలాంటి ఆలోచనలతో ముందుకు వచ్చే సింగపూర్ కంపెనీలతో పనిచేసేందుకు ఎపి ప్రభుత్వం ఉత్సాహంగా ఉందని తెలిపారు. సిఐఐ భాగస్వామ్య సదస్సులో భాగంగా తొలిరోజైన శుక్రవారం సిఎం చంద్రబాబు, సింగపూర్ హోం శాఖ మంత్రి షణ్ముగం మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ

- మిగతా 2లో..

## పరకామణి చోరీ కేసులో సాక్షి

# సతీష్‌కుమార్ మృతి






### ◆హత్య అని పోస్టుమార్టం రిపోర్టుతో నిర్ధారణ

**అనంతపురం, తాడిపత్రి, సూర్యవాస్తవం:** టీటీడీ పరకామణి చోరీ కేసు ఫిర్యాదు దారు మాజీ ఏవీఎస్వో సతీష్ కుమార్ అనుమానాస్పద మృతి రాష్ట్రంలో సంచలనాత్మకంగా మారింది. విచారణకు హాజరు కావాల్సిన ఆయన శుక్రవారం శవమై రైలు పట్టాల పక్కన పడి ఉన్నారు. ఇది ఆత్మహత్య అని వైసిపి నేతలు అంటుండగా వైసిపి నేతలే హత్య చేసి ఉంటారని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు. సతీష్ కుమార్ కుటుంబ సభ్యులు బంధువులు కూడా సతీష్ కుమార్ హత్యకు గురయ్యారని అంటున్నారు.పోస్టుమార్టం చేసిన అనంతపురం డాక్టర్లు హత్యగా నిర్ధారించారు.టిటిడి మాజీ ఏవీఎస్వో సతీష్ కుమార్ మృత దేహం అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి దగ్గర రైల్వేట్రాక్‌పై కనిపించింది. వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు. సీఐడీ అధికారులు పరకామణి చోరీ కేసులో ఈ నెల 6న సతీష్‌కుమార్‌ను ప్రశ్నించారు. మరోసారి విచారణకు రావాలని సతీష్‌కుమార్‌కు సీఐడీ నోటీసులు జారీ చేసింది. ఆయన ప్రస్తుతం గుంతకల్లు రైల్వేలో జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. 2023 ఏప్రిల్ నెలలో రవికుమార్ పై సతీష్‌కుమార్ ఫిర్యాదు

- మిగతా 2లో..



## తిరుపతిలో

# కార్తీక దీపోత్సవం

- ❖ గోవింద నామస్మరణతో మారుమోగిన టీటీడీ పరిపాలన భవనం మైదానం
- ❖ భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

**తిరుపతి, సూర్యవాస్తవం:** తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం మైదానంలో శుక్రవారం రాత్రి అత్యంత వైభవంగా కార్తీక మహాదీపోత్సవం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై సామూహిక దీపారాధన చేశారు. ముందుగా ఎస్వీ సంగీత నృత్య కళాశాల ఆధ్వర్యంలో మంగళ ధ్వని, తిరుమల ధర్మగిరి వేద పాఠశాల ఆగమ పండితులు శ్రీ రాఘవేంద్ర వేదస్వస్తి, అనంతరం దీప ప్రాశస్త్యాన్ని తెలియజేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి, శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారికి తిరుమల శ్రీవారి ఆలయ అర్చకులు వైఖానస ఆగమశాస్త్రబద్ధంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, శ్రీనివాసర్చన నిర్వహించారు. ఎస్వీ వేద విశ్వవిద్యాలయం పండితులు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేశారు. ఆ తర్వాత అర్చక స్వాములు శ్రీ మహాలక్ష్మి పూజ చేపట్టారు. అనంతరం ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో ప్రదర్శించిన "శ్రీ లక్ష్మి ఆవిర్భవం" నృత్య రూపకం భక్తులను .

- మిగతా 2లో..

# పరకామణి చోరీ కేసు ఫిర్యాది.. సతీష్ కుమార్ మృతి

(మొదటిపేజీ తరువాయి)



చేశారు. టీటీడీ పరకామణిలో రవికుమార్ చోరీ చేస్తుండగా పట్టుకున్నారు. హుండీ సొమ్ము లెక్కింపు సమయంలో రవికుమార్ చోరీ చేసినట్లు సతీష్‌కుమార్ ఫిర్యాదు చేశారు. తరువాత పరకామణిలో చోరీ కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడాన్ని జర్నలిస్ట్ ఎం శ్రీనివాసులు ఏపీ హైకోర్టులో సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హైకోర్టు దర్యాప్తు చేయాలని సీఐడీకి ఆదేశించింది. ప్రస్తుతం ఆ విచారణ జరుగుతోంది. సతీష్‌కుమార్ ఒకసారి విచారణకు హాజరయ్యారు.. మరోసారి హాజరు కావాల్సి ఉంది. ఇంతలోనే సతీష్‌కుమార్ ఇలా అనుమానాస్పద స్థితిలో చనిపోవడం కలకలం రేపింది. ఏపీ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌లో సతీష్‌కుమార్ ప్రతివాదిగా ఉన్నారు..ఆయన గత నెలలో హైకోర్టులో ఓ అఫిడవిట్ వేశారు. 'టీటీడీ సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ పరకామణిలో రూ.72వేల విలువ చేసే అమెరికన్ డాలర్లు చోరీ చేస్తూ దొరికిపోయారు. సీసీ కెమెరాల్లో కూడా ఉంది. వెంటనే దొంగతనం చేసిన డాలర్లను సీజ్ చేసి పోలీసులకు అప్పగించాను. రవికుమార్ కేసు రాజీ చేసుకోవాలి అనుకున్నారు. ఫిర్యాదు దారుడిగా సతీశ్ కుమార్ రాజీ చేసుకోవడానికి ఒప్పుకున్నారు. ఈ విషయంలో ఎలాంటి దురద్దేశం లేని. టీటీడీ ఉన్నతాధికారుల సూచన, టీటీడీ ప్రయోజనాలు కాపాడటానికి కేసు రాజీకి నిర్ణయం తీసుకున్నామని రవికుమార్ చెప్పారు. తాను లోక్ అదాలత్‌ను ఆశ్రయించి రాజీ చేసుకున్నాము. పిటిషనర్ చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, వ్యాజ్యాన్ని కొట్టేయాలి రవి కుమార్ కోర్టులో పిటిషన్ వేశారు. మిగిలిన సాక్షులను విచారిస్తున్న దశలో ఫిర్యాదు దారు మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# సింగపూర్‌ను తలపించేలా అమరావతి

(మొదటిపేజీ తరువాయి)

మేరకు రాష్ట్ర ఐటి మంత్రి నారా లోకేష్, సింగపూర్ విదేశీ వ్యవహారాలు, ట్రేడ్ ఇండిస్ట్రీ మంత్రి గాన్ సో హాంగ్ ఒప్పంద పత్రాలను ఇచ్చి పుచ్చుకున్నారు. అర్బన్ గవర్నెన్సు, రియల్ టైమ్, డిజిటల్ గవర్నెన్స్ ట్రాన్స్‌ఫర్మేషన్, సుస్థిరాభివృద్ధి అంశాలపై ఈ అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ%ౌ%ప్రపంచానికి అభివృద్ధి మోడల్‌గా మారిన సింగపూర్ అంటే తనకు అమితమైన అభిమానమన్నారు. అత్యంత బలమైన పబ్లిక్ పాలసీలు ఆ దేశంలో అభివృద్ధికి కారణమయ్యాయని తెలిపారు. లీక్వాన్యూ లాంటి నేతలు సింగపూర్‌ను అద్వితీయమైన దేశంగా మలిచారన్నారు. కోరగానే అమరావతి బృహత్ ప్రణాళికను రూపొందించి ఇచ్చిన సింగపూర్‌కు ధన్యవాదాలు తెలిపారు. మధ్యలో కొన్ని సమస్యలు ఏర్పడినా మళ్లీ రాజధానిని పునర్నిర్మిస్తున్నామని అన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జి ఎకానమిగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రధాని మోడీ, ఎన్‌డిఎలపై ప్రజలకు విశ్వాసముందని, ఈ క్రమంలోనే బీహార్‌లో ఎన్‌డిఎకు విజయం దక్కిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ సింగపూర్ అభివృద్ధి వేగాన్ని ఎపి అందుకునేలా పనిచేస్తామన్నారు. గాన్ సో హాంగ్ మాట్లాడుతూ.. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఎపి మారాలని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విజయవాడ - సింగపూర్ మధ్య వారంలో మూడు రోజుల పాటు విమాన సర్వీసులు నడవనున్నాయని ప్రకటించారు. ఇప్పటికే విశాఖ నుంచి సర్వీసులు నడుస్తున్నాయని తెలిపారు. సింగపూర్ హెూం శాఖ మంత్రి షణ్ముగం మాట్లాడుతూ.. ఎపిలో సింగపూర్ కంపెనీలకు పూర్తి సహకారం అందుతోందన్నారు. జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ ద్వారా ఎపితో తాము కుదుర్చుకున్న ఒప్పందం అమలును పర్యవేక్షిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, సిఎస్ విజయానంద్ పాల్గన్నారు.

# తిరుపతిలో కార్తీక దీపోత్సవం





(మొదటిపేజీ తరువాయి)

ఆద్యంతం ఆకట్టుకుంది. తరువాత భక్తులతో దీప మంత్రం మూడు సార్లు పలికిస్తూ సామూహిక లక్ష్మీ నీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఒక్కసారిగా చేసిన దీపారాధనతో మైదానం వెలుగుతో నిండిపోయింది. చివరగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గోవింద నామాలు పాడుతుండగా నక్షత్రహారతి, కుంభహారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలోటీటీడీ బోర్డు సభ్యులు జి.భాను ప్రకాష్ రెడ్డి, జేఈవో వి. వీరబ్రహ్మం దంపతులు, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకులలో ఒకరు మరియు ఆగమ సలహాదారులు అర్చక బృందం, వేద పండితులతో పాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## పెట్టుబడుల ఆకర్షణే ధ్యేయం

– సిఐఐ సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ పెవిలియన్ లక్ష్యమిదే..

**విశాఖపట్నం, సూర్య వాస్తవం:** విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు-2025లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎపి పెవిలియన్‌ను రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు.
పెట్టుబడిదారులను రాష్ట్రం వైపు ఆకర్షించడమే ధ్యేయంగా దీన్ని తీర్చిదిద్దారు. డిజైన్, థీమ్ రాష్ట్ర ప్రభుత్వ 'వికసిత్ భారత్-2047' లక్ష్యానికి అనుగుణంగా ఉంది. ఎపి పారిశ్రామిక సామర్థ్యం, పర్యావరణ అనుకూల విధానాలు, భవిష్యత్ ప్రణాళికలను తెలియజేస్తూ దీన్ని ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వం చెబుతోంది. ఈ పెవిలియన్ ప్రధానంగా రాష్ట్రంలో ఉన్న కీలక రంగాలైన గ్రీన్ ఎనర్జీ, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, అంతరిక్షం, రక్షణ, పర్యాటక రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను సూచిస్తోంది. రాష్ట్రంలో ఎఐ వినియోగం, ప్రతిపాదిత డ్రోన్ సిటీ, స్పేస్ సిటీల వివరాలను సాంకేతికత ద్వారా ఇక్కడ ప్రదర్శిస్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడికి అనుకూలమైన వాతావరణం, సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టమ్, పారిశ్రామిక అభివృద్ధికి అందుబాటులో ఉన్న 'ప్లగ్-అండ్-ప్లే' మౌలిక సదుపాయాలను పెవిలియన్‌లో వివరించారు.



# మళ్లీ ఎన్‌డీఏ

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. కడపటి సమాచారం ప్రకారం.. ఎన్‌డిఎ కూటమిలో బిజెపి 90 స్థానాల్లోనూ, జెడియు 85, ఎల్‌జెపి (ఆర్‌వి) 19, హెఎఎం (ఎస్) 5, ఆర్‌ఎల్‌ఎం 4 స్థానాల్లోనూ గెలుపొందాయి. మహాగట్బంధన్‌లో ఆర్‌జెడి 24, కాంగ్రెస్ 6, సిపిఎం 1, సిపిఐ (ఎంఎల్) 2 స్థానాల్లో విజయం సాధించాయి. ప్రతిపక్షాల ఓట్ల చీలికలో కీలక భూమిక పోషించిన ఎంఐఎం 5 స్థానాల్లో గెలుపొందింది. ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీ ఖాతా తెరవలేకపోయినప్పటికీ ప్రతిపక్ష పార్టీల ఓట్లను గణనీయంగా చీల్చింది. కేంద్ర ఎన్నికల సంఘం (సిఇసి) బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ చుట్టూ వివాదాలు సమసిపోని నేపథ్యంలో ఈ ఎన్నికలు జరిగాయి. సరిగ్గా ఎన్నికలకు కొద్ది రోజుల ముందుగా మహిళల సాధికారత పేరుతో 21 లక్షల మంది మహిళలకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున నగదు వారివారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం ఈ ఎన్నికల్లో ఎన్‌డిఎ విజయానికి ప్రధానకారణంగా భావిస్తున్నారు. దీనికితోడు ధన ప్రవాహం, అధికారయంత్రాంగ దుర్వినియోగం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్‌డిఎ భాగస్వామ్యపక్షాల అధినాయకత్వం బీహార్‌లోనే తిష్టవేసి ప్రచారం నిర్వహించడం కాషాయ కూటమి విజయానికి బాటలేశాయి. ఎస్ఐఆర్‌పైనా, ఎన్నికల ముందు నగదు తాయిళాలపైనా, బిజెపి సాగిస్తున్న విద్వేష ప్రచారంపైనా తన శక్తి మేరా పోరుసాగించినప్పటికీ ఆర్‌జెడి నేతృత్వంలోని మహాగట్బంధన్ ఆశించిన రీతిలో విజయం సాధించలేకపోయింది. ఈ ఎన్నికల ఫలితాలపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. అభివృద్ధికి దక్కిన విజయంగా కొనియాడారు. కాగా ఓట్ల లెక్కింపునకు ముందు రోజు ఈ నెల 13న ఓటింగ్ యంత్రాలు (ఇవిఎంలు) భద్రపర్చిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సిసి కెమెరాలు పనిచేయకపోవడం, పెద్ద పెట్టెలతో కూడిన భారీ ట్రక్కులు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మోహరించడం వంటి ఘటనలపై ఆర్‌జెడి అధినేత తేజస్వీ యాదవ్ ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.

# కాంగ్రెస్ ఘన విజయం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత రెండో స్థానంలో నిలిచారు. ఇక, మూడో స్థానంలో ఉన్న బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైన సమయం నుంచి నవీన్ యాదవ్ ముందంజలోనే కొనసాగడం విశేషం.

# ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురం

**- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్**

**అమరావతి, సూర్య వాస్తవం:** ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురాన్ని మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ తెలిపారు. క్యాంపు కార్యాలయం నుంచి పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు, దేవాదాయశాఖ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రధాన ఆలయాలతోపాటు 19 ఆలయాల అభివృద్ధి నిమిత్తం కామన్‌గుడ్ ఫండ్ నుంచి రూ.20 కోట్ల నిధులు మంజూరు చేసేందుకు ఇప్పటికే దేవాదాయశాఖ సూత్రప్రాయంగా అంగీకరించిందని, మ్యాచింగ్ గ్రాంట్‌తో నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. ఇందులో రూ.6 కోట్లు శ్రీపురూహూతిక అమ్మవారు, శ్రీకుక్కుటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కేటాయిస్తున్నారన్నారు. మరో నాలుగు ఆలయాలను ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకొచ్చిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాల పరిరక్షణ, భద్రత, అభివృద్ధికి అధికారుల బాధ్యతల నిర్వహణతోపాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమన్నారు.

**బీహార్‌లో ఎన్‌డిఎ విజయం పట్ల హర్షం**

బీహార్‌లో ఎన్‌డిఎ విజయం పట్ల డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిరపాలన సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు.

# ఉన్నత పాఠశాలకు దాతల వితరణ



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం నవంబర్ 14:** స్థానిక మాసాపేట సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామస్తులు కారం శెట్టి. గిరి ,వల్లూరు. సిద్దు హుస్సేన్ లు పాఠశాలకు అవసరమైన సదుపాయాలు కల్పించుటకు గాను తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కారం శెట్టి. గిరి పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం , మరియు విద్యార్థుల మౌలిక సదుపాయాల నిమిత్తంఇరవై ఐదువేల రూపాయలు వితరణ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి వల్లూరు. సిద్దు హుస్సేన్ పాఠశాలకు పదిహేను వేల రూపాయల విలువగల కలర్ ప్రింటర్ బహుకరించారు. బాలల దినోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరు పాఠశాలకు విచ్చేసి ప్రధానోపాధ్యాయులకు వీటిని అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ బాబు మాట్లాడుతూ సాంకేతిక యుగంలో ప్రతి పౌరునికి విద్య అనంతమైన సంపదను చేకూరుస్తుందని అన్నారు. తమ పాఠశాలలో సృజనాత్మకమైన విద్యను అందించడంలో దాతల సహకారం మరువరానిదని అన్నారు. విద్యా కమిటీ చైర్మన్ సుగవాసి .ఆనందబాబు మాట్లాడుతూ పాఠశాల ఉన్నతీకరణ, నవీకరణకు దాతలు ముందుకు రావడం సంతోష కరమని అన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సుగవాసి. సుధాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల కలల సాకారానికి క్రమశిక్షణతో కృషి చేయాలని, ఉన్నత శిఖరాలకు అందుకునే మార్గాన్ని చూపే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల మన్ననలను పొందాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు దేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ దార్శనికత,పరిపాలనా దక్షత లను విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్ ఈశ్వర ప్రసాద్,' మనం 'స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యడం .ప్రకాష్ ,జోషిలు మరియు శ్రీనివాసులు, రాఘవేంద్ర, అశోక్ కుమార్ లు పాల్గొన్నారు.

# గంగమ్మ విగ్రహ ప్రతిష్ఠ పూజల్లో ఎంపీ పార్థసారథి





**గోరంట్ల, సూర్య వాస్తవం నవంబర్ 14:** గోరంట్ల మండలం లోని కొండాపురం పంచాయతీ పరిధిలోని రాగి మేకలపల్లి గ్రామంలో పవిత్ర కార్తీక మాసంలో జరుగుతున్న గంగమ్మ గుడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా మండలంలోని మరువపల్లికి ఎంపీ పార్థసారథి చేరుకోగానే మండల టిడిపి నాయకులు బోర్ వెల్ అశ్వర్థ రెడ్డి, నీలకంఠారెడ్డి, కొత్తపల్లి దేవా నరసింహులు, మరువపల్లి వెంకట రంగారెడ్డి, నరేంద్ర రాయల్, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, వడల చంద్రశేఖర్ రెడ్డి, కార్తీక్ తదితరులు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుచుతూ గజమాలతో సన్మానిస్తూ ఘన స్వాగతం పలికారు. వెంకట రంగారెడ్డి నివాసంలో ఆయన తేనేటి విందులో పాల్గొన్నారు. రాగి మేకలపల్లి చేరుకుని గంగమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ఆలయ శిలా ఫలకాన్ని ప్రారంభించి, పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బీకే పార్థసారథి మాట్లా డుతూ ఆలయ ప్రహరీ నిర్మాణానికి ఎంపీ నిధులను కేటాయించా మన్నారు, గుంటిపల్లి ఈశ్వరయ్య, గంగంపల్లి నరసింహులు, జిలాన్, రవీంద్రా రెడ్డి, కమ్మవారిపల్లి బాలకృష్ణ, రెడ్డి చెరువు కట్ట మోహన్, జెకె జగన్, టైలర్ లక్ష్మీనరసింహాలు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

**- ప్రజా సమస్యల పరిష్కారానికి సరైన వేదిక**
**- ఎమ్మెల్యే కందికుంట వెల్లడి**





**కదిరి, సూర్య వాస్తవం , నవంబర్ 14 :** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం కదిరి మున్సిపల్ పరిధిలోని నిజాంవలి కాలనీలో ప్రభుత్వ అధికారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు, ఈ సందర్భంగా 11 ,12 ,13, 14 ,15, 16 వార్డు ప్రజలు కందికుంట కు ఘన స్వాగతం పలికారు , బాణాసంచా పేలుస్తూ , డప్పులు కొట్టుతూ పండుగ వాతావరణాన్ని తలపించేలా గ్రీవెన్స్ కార్యక్రమానికి హారతులు పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలపై రాజీలేని దిశగా రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమం అశేష స్పందన లభించింది అని పేర్కొన్నారు, ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తూ ,అధికారులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తూ ప్రజా సమస్యలను సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తూ ప్రజలలో మమేకమై ప్రభుత్వ అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు, ఎన్నాళ్ల నుండో వేచి, వేజారి ,విసిగిన సమస్యలకు పరిష్కార వేదిక ప్రజాదర్బార్ అని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షాదునిషా ,మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, తహసిల్దార్ మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పివి పవన్ కుమార్ రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, స్వచ్ఛభారత్ ఆంధ్ర మిషన్, కమిషన్ డైరెక్టర్ ఫర్వీన్ భాను, మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్ ఆచారి, సేగు బాబయ్య, స్థానిక వార్డు కౌన్సిలర్లు, ఇన్చార్జిలు, బూత్ యూనిట్ ఇన్చార్జి లు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు


# ఉన్నత పాఠశాలకు దాతల వితరణ






**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం నవంబర్ 14:** స్థానిక మాసాపేట సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామస్తులు కారం శెట్టి. గిరి ,వల్లూరు. సిద్దు హుస్సేన్ లు పాఠశాలకు అవసరమైన సదుపాయాలు కల్పించుటకు గాను తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. కారం శెట్టి. గిరి పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం , మరియు విద్యార్థుల మౌలిక సదుపాయాల నిమిత్తంఇరవై ఐదువేల రూపాయలు వితరణ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి వల్లూరు. సిద్దు హుస్సేన్ పాఠశాలకు పదిహేను వేల రూపాయల విలువగల కలర్ ప్రింటర్ బహుకరించారు. బాలల దినోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరు పాఠశాలకు విచ్చేసి ప్రధానోపాధ్యాయులకు వీటిని అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ బాబు మాట్లాడుతూ సాంకేతిక యుగంలో ప్రతి పౌరునికి విద్య అనంతమైన సంపదను చేకూరుస్తుందని అన్నారు. తమ పాఠశాలలో సృజనాత్మకమైన విద్యను అందించడంలో దాతల సహకారం మరువరానిదని అన్నారు. విద్యా కమిటీ చైర్మన్ సుగవాసి .ఆనందబాబు మాట్లాడుతూ పాఠశాల ఉన్నతీకరణ, నవీకరణకు దాతలు ముందుకు రావడం సంతోష కరమని అన్నారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సుగవాసి. సుధాకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల కలల సాకారానికి క్రమశిక్షణతో కృషి చేయాలని, ఉన్నత శిఖరాలకు అందుకునే మార్గాన్ని చూపే ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల మన్ననలను పొందాలని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు దేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ దార్శనికత,పరిపాలనా దక్షత లను విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మున్సిపాలిటీ ఒకటవ వార్డు కౌన్సిలర్ ఈశ్వర ప్రసాద్,' మనం 'స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యడం .ప్రకాష్ ,జోషిలు మరియు శ్రీనివాసులు, రాఘవేంద్ర, అశోక్ కుమార్ లు పాల్గొన్నారు.


## రాయలసీమలోని
# గ్రామాలు అభివృద్ధి చెందాలి



**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం నవంబర్ 14 :** రాయలసీమ జిల్లాలోని గ్రామాలు ఆర్థికంగా సామాజికంగా ఎంతో అభివృద్ధి చెందాలని ట్రైని ఐపీఎస్ అధికారులు తరుణ్ యాదవ్ ఐపిఎస్ హర్షవర్ధన్ ఐఎఫ్ఎస్ లు పేర్కొన్నారు. మూడు రోజులుగా మండలంలోని బి.ఎర్రగుడి కోనంపేట లక్కిరెడ్డిపల్లి గ్రామాల్లో పర్యటించి జీవన విధానము,జీవనోపాధి కల్పన గ్రామాలు అభివృద్ధి పంచాయతీలు విధి విధానాలు భూ సమస్యలు రెవిన్యూ విధానం సమస్యలపై మూడు రోజులు ప్రజలతో ముఖాముఖి అయ్యారు. శుక్రవారం గ్రామాల్లోని సమస్యలపై ఆరా తీసి చివరి రోజున స్థానిక ఎంపీడీవో సభా భవనంలో నలుగరు ట్రైనీ కలెక్టర్లకు ఎంపీడీవో రెడ్డయ్య అన్ని శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలు చాలా గ్రామాలు వెనుకబడి ఉన్నాయని ఈ గ్రామాలు సామాజికంగా ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందాలని వారు అన్నారు. ప్రభుత్వాలు ఇలాంటి గ్రామాలపై దృష్టి సారించి అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు. కొన్ని గ్రామాలు అటవీ ప్రాంతంలో నివసిస్తున్న వారిపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి వారి అన్ని విధాల అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు. ముఖ్యంగా అడవి ప్రాంతంలో నివసించే వారికి విద్యా విధానంలో మార్పులు తెచ్చి వారిని అన్ని విధాల అభివృద్ధి జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో తన్మై జాహస్, ఐఆర్ఎస్, సౌరబ్ కుమార్ ఐఆర్ఎస్,వినీత్ జాదవ్ ఐఆర్ఎస్ డి ఆనంద్ ఐఆర్ఎస్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు చక్రే నాయక్ వెంకటసుబ్బయ్య ఈవోపీఆర్డి ఉషారాణి అని శాఖల అధికారులు పాల్గొన్నారు.

Truth of News
RNI NO : APTEL/25/A0239
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



## శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాల ఏర్పాట్లపై పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉన్నాం

### - జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



**శ్రీ సత్యసాయి బ్యూరో, సూర్య వాస్తవం నవంబరు 14:** శ్రీ సత్య సాయి శతజయంతి ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లపై పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం పుట్టపర్తిలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఐఅండ్ పిఆర్ తో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు.

**రాష్ట్ర పండుగగా శతజయంతి ఉత్సవాలు**

ఈ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, మొత్తం కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ను నియమించిందని చెప్పారు. వారు ఇప్పటికే సమీక్షించి అనేక కీలక సూచనలు అందజేశారని వివరించారు. యాత్రికుల కోసం విస్తృత స్థాయిలో రవాణా సదుపాయాలు

పుట్టపర్తికి వచ్చే భక్తుల కోసం రైల్వే స్టేషన్ నుండి ప్రశాంతి నిలయం వరకు ఉచిత బస్సులు ఏర్పాటు చేసి రవాణా సేవలు అందిస్తున్నామన్నారు. అలాగే సమీప ప్రాంతాల నుండి దాదాపు 300 అదనపు బస్సు సర్వీసులు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, యాత్రికుల రద్దీని బట్టి బస్సుల సంఖ్యను పెంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు

రైల్వే శాఖ ద్వారా 165 స్పెషల్ రైళ్లు నడపనున్నట్టు సమాచారం ఉందన్నారు.

**మౌలిక సదుపాయాల ఏర్పాటు**

ప్రశాంతి నిలయం పరిసర ప్రాంతాల్లో యాత్రికుల కోసం విస్తృతంగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఫుడ్ కౌంటర్లు,మెడికల్ క్యాంపులు, త్రాగునీరు ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాల్లో ప్రత్యేక ఫుడ్ కౌంటర్లు,అన్ని పార్కింగ్ ప్రాంతాల్లో రాత్రి వేళలో అవసరమైన లైటింగ్ సదుపాయాలు, వృద్ధులు, వికలాంగులకు మినీ బస్సుల ద్వారా ప్రత్యేక రవాణా, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో 300 మంది శానిటేషన్ వర్కర్లు మరియు సూపర్వైజర్లు నియమించి పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు.

**వీఐపీల రాకకు ప్రత్యేక ఏర్పాట్లు**

ఈ నెల 19 నుండి 23 వరకు ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు సహా అనేక మంది ప్రముఖులు పుట్టపర్తి చేరనున్న అవకాశముందని చెప్పారు. వారి రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలు, ప్రత్యేక రవాణా సౌకర్యాలు సిద్ధం చేశామని తెలిపారు.

**భద్రతా ఏర్పాట్ల కోసం 5,000 మంది పోలీసుల నియామకం**

పుట్టపర్తి మొత్తం ప్రాంతంలో రద్దీ తగ్గేందుకు, భద్రత బలోపేతం చేసేందుకు.. 5 వేల మంది పోలీసులు షిఫ్టుల వారీగా విధుల్లో నియమించారని, ఏదైనా అత్యవసర పరిస్థితిని వేగంగా ఎదుర్కొనేందుకు ప్రత్యేక యంత్రాంగం సిద్ధం ఉందన్నారు. ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ద్వారా 24/7 ప్రకారం పర్యవేక్షణ చేస్తారని, అదేవిధంగా పట్టణం చుట్టుప్రక్కల 250 నిఘా కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

కమాండ్ కంట్రోల్ రూమ్ %–% హెల్ప్‌లైన్ నంబర్:–

యాత్రికులు ఏదైనా సమాచారానికి లేదా సహాయానికి క్రింది నంబరుకు కాల్ చేయవచ్చునని తెలిపారు.

1800 233 5598

**ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించిన కలెక్టర్**

ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ ను కలెక్టర్ సందర్శించి స్టేషన్ లోపల, వెలుపల ఏర్పాట్లను పరిశీలించారు. రైల్వే స్టేషన్ నుంచి పుట్టపర్తికి రావడానికి ఉచిత బస్సులు ఏర్పాటు, అక్కడి ప్రదేశంలో వాహనాలు, కార్లు, బస్సుల పార్కింగ్, త్రాగు నీటి వసతి, ఉచిత వైద్య శిబిరం తదితరాలను పరిశీలించి, ఇంకనూ తీసుకోవాల్సిన చర్యలపై తమ సూచనలు జారీ చేశారు. ఎయిర్పోర్టు నుంచి ప్రశాంతి నిలయం వరకు రహదారి ఇరువైపులా పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ దాటాక శిల్పారామంకు వెళ్లే దారిలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్ సందర్శించి... విధులలో ఉన్న సిబ్బంది నిర్వహిస్తున్న పనిని పరిశీలించి, తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు ఆర్టీసీ, మున్సిపల్, పంచాయతీ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలి




**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం నవంబర్ 14 :** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా ఎదగాలని ఎంఈఓ చక్రే నాయక్ పేర్కొన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ చాచాజీ కి పిల్లలంటే ఎంతో ఇష్టంగా భావించేవారు అని ఆయన పుట్టినరోజున బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. అనంతరం ఏపీ మోడల్ స్కూల్ జడ్పీ బాలల పాఠశాల బాలికల పాఠశాల కస్తూర్బా గురుకుల పాఠశాల అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉర్దూ హైస్కూల్లో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 వెంకటసుబ్బయ్య ప్రిన్సిపల్ వరాల రమేష్ నాగలక్ష్మి రమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 14:** గోరంట్ల శాఖా గ్రంథాలయం లో శుక్రవారం 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా గ్రంథాలయ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలోప్రారంభించారు, ఈ కార్యక్రమానికి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అన్నపూర్ణ ఆదినారాయణ అధ్యక్షత వహించారు,.మొదటిగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి ,జ్యోతి ప్రజల్వన గావించి నివాళులర్పించారు. అధ్యక్షులు వారు మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రతి విద్యార్థి కూడా విద్యార్థి దశనుండే అలవర్చుకొని విజ్ఞానాన్నిపెంపొందించుకొని ఉజ్వల భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలని తెలిపారు, రిటైర్డ్ ఎంఈఓ శ్రీరాములు మాట్లాడుతూ చాచా నెహ్రూ దేశానికి చేసిన సేవలు గురించి,బాలికలకు విపులంగా వివరించారు. రిటైర్డ్ ఎంఈఓ జయ చంద్ర రెడ్డి వారు మాట్లాడుతూ పుస్తకాలు మనకు నేస్తాలు వంటివి పుస్తక పఠనం వల్ల ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవడానికి దోహదపడతాయని తెలిపారు. శ్రీనివాస గుప్తా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పాఠ్య పుస్తకాలతో పాటు అన్ని రకాల పుస్తకాలను,పత్రికలు చదవడం వల్ల అనేక కొత్త కొత్త విషయాలు తెలుసుకోవచ్చని తెలిపారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని రిటైర్డ్ హెడ్మాస్టర్ జనార్దన్ రెడ్డి సౌజన్యంతో బాలికలకు పుస్తకాలు పెన్నులు అందజేశారు, కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు నరహరి మూర్తి, సురేష్ బాబు, వెంకటరమణప్ప, లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు రేఖ, విద్యార్థులు, గ్రంథపాఠకులు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమం కోసమే పోలీసుల చర్యలు

**నెల్లూరు సూర్య వాస్తవం నవంబర్ 14:** ప్రజల భద్రత లక్ష్యంగా హెల్మెట్ ధారణ తో పాటు ఓవర్ స్పీడింగ్, డ్రంకెన్ డ్రైవింగ్, మైనర్స్ డ్రైవింగ్ ల కలిగే అనర్ధాలు గురించి పబ్లిక్ ఎడ్యుకేట్ చేస్తున్న జిల్లా పోలీస్ అధికారులు.నెల్లూరు సిటీ , జిల్లా వ్యాప్తంగా ప్రతి బైక్ రైడర్ తో పాటు పిలియన్ రైడర్ (బైక్ వెనుక కూర్చున్న వ్యక్తి) కూడా తప్పక హెల్మెట్ ధరించాలి.హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే సురక్షితమని, ఒక రక్షణ కవచంలాగా కాపాడుతుందని, ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసేటప్పుడు బాధ్యతగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ప్రజలకు సూచించారు.హెల్మెట్ లేకుండా ప్రయాణం మీ జీవితానికి ప్రమాదకరం.ప్రజల సంక్షేమం కోసమే పోలీసుల చర్యలు.. ప్రజలు సహకరించాలి.రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించి, క్షేమంగా గమ్యాన్ని చేరండి.జిల్లాలో సంభవించే రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవటం వలన ఎక్కువగా మరణాలకు గురి అవుతున్నారు.ప్రతి ఒక్కరిపై వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని, వారి కోసం తప్పనిసరిగా ప్రామాణికత కలిగిన హెల్మెట్లు ధరించాలని, కారులలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలియజేసినారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరిస్తున్నారు.జిల్లాలో హెల్మెట్ ధరించని వాహనదారులపై కఠినంగా ఏం. వి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేసి వారిపై ఈ చలానా ద్వారా జరిమానా విధించటం జరుగుతుందని తెలియచేసినారు.అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు డయల్ 112 కు గానీ, స్థానిక పోలీసులను గానీ సంప్రదించి, పోలీసుల సేవలను పొందండి.



## 17 నుంచి పుట్టపర్తి శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

### - జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

**శ్రీ సత్య సాయి బ్యూరో సూర్య వాస్తవం ,నవంబర్ :14 :** శ్రీసత్య సాయిబాబా శత జయంతి వేడుకల సందర్భంగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి 23వరకు స్థానిక శిల్పారామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 5.30 "గం"నుండి రాత్రి 8.30 "గం" వరకు వివిధ ప్రముఖ సంగీత నృత్య కళా సంస్థల ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలు ఉచితంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈనెల 17న సోమవారం తొలిరోజు శ్రీదేవి గ్రూప్ కూచిపూడి డాన్స్ అకాడమీ అనంతపురము కళాబృందం, 18న మంగళవారం పుట్టపర్తి శ్రీ సాయి విద్యాలయం డాన్స్ స్కూల్ వారి కార్యక్రమాలు, 19న బుధవారం శ్రీమతి శాంతి గ్రూప్ అనంతపురం కళాబృందం, 20నగురువారం కళ్యాణచక్ర వర్తి డాన్స్ గ్రూప్ అనంత పురము కళాబృందం బృందం, 21న శుక్రవారం శ్రీమతి శ్వేతా ప్రసన్న డాన్స్ అకాడమీ భరతనాట్యం బెంగళూరు బృందం, 22న శనివారం శనివారం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ ధర్మవరం కళాబృందం, 23న ఆదివారం శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకల రోజున శ్రీమతి రాగిణి అయ్యార్ బెంగళూరు. కళాకారుల బృందం ఆధ్వర్యంలో కళా ప్రదర్శనలు జరుగుతున్నాయన్నారు. అలాగే శ్రీ సత్య సాయిబాబా శత జయంతి సందర్భంగా.. స్థానిక శిల్పారామంలో ఈనెల 15 నుండి 25 వరకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అఖిల భారత డ్వాక్రా బజార్– 2025 ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామీణ కళాకారులు తయారు చేసిన చేనేత హస్త కళలు మరియు ఆహార ఉత్పత్తుల ప్రదర్శన హస్తకళలు, గృహ అలంకరణలో చేనేత ఉత్పత్తులు డ్వాక్రా బజార్లో అమ్మకాల నిమిత్తం స్టాల్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు మరియు భక్తాదులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు.

## శ్రీ చైతన్యలో బాలల దినోత్సవం వేడుకలు

**పామిడి- సూర్య వాస్తవం, నవంబర్ 14:** పామిడి శ్రీ చైతన్య స్కూల్లో పండిట్ జవహర్లాల్ నెహ్రూ దేశ నిర్మాణానికి చేసిన సేవలు అపూర్వమని పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి తెలిపారు. నెహ్రూ జయంతి పురస్కరించుకొని శుక్రవారం పాఠశాల ఆవరణలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ రమణారెడ్డి పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ "నెహ్రూ పిల్లల పట్ల అపారమైన అభిమానం చూపేవారని అందుకే చాచా నెహ్రూగా పిల్లలు స్నేహపూర్వకంగా సంబోధిస్తారు.నేటి విద్యార్థులే రేపటి దేశ భవితవ్యాన్ని తీర్చిదిద్దుతారని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, నిబద్ధతతో చదువులో ముందుకు సాగి దేశానికి మంచి పేరు తీసుకురావాలి" అని సూచించారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో కేక్ కట్ చేసి వారికి తినిపించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు గేయాలు, నృత్యాలుప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థినీ,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





## పెండింగ్ మరుగుదొడ్లు త్వరితగతిన నిర్మించాలి



**ఆదోని - సూర్య వాస్తవం, నవంబర్ 14:** కర్నూలు జిల్లాలో స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఇంకా 3033 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉందని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. గురువారం కర్నూలులో కలెక్టర్ మాట్లాడుతూ గోనెగండ్ల, ఆదోని, పెద్ద కడుబూరు, ఎమ్మిగనూరు, కోడుమూరు, ఆలూరు మండలాల్లో ఎక్కువ పెండింగ్ ఉందని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వేసవిలో నీటి సమస్యలు రాకుండా మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు.

## ఆకతాయిలకు అడ్డాగా మారిన బస్ షెల్టర్



**గాండ్లపెంట నవంబర్ 14 సూర్య వాస్తవం :** మండలంలోని మలమీద పల్లి గ్రామంలో ఉన్న బస్ షెల్టర్ ఆకతాయలకు అడ్డాగా మారిందని ప్రజలు వాపోయారు. ఇక్కడ ఆకతాయిలు మద్యం సేవించి బాటిల్స్ అక్కడే పగలగొట్టి చెత్తకుప్పగా మార్చేశారని ప్రజలు వాపోతున్నారు. నిరుపయోగంగా బస్సు షెల్టర్ తయారైందని తక్షణమే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజల కోరారు.

## ఏఈ, ఆర్‌వోలకు శిక్షణ



**గుత్తి సూర్య వాస్తవం నవంబర్ 14:** గుత్తి పట్టణం ఎలక్షన్ కమీషన్ ఆ ఫ్ ఇండియా ఆదేశాల మేరకు 20 02 ఎలక్టోరల్స్ మరియు 2025 ఎలక్టోరల్స్ కు సంబంధించిన మ్యాపింగ్ పై రాష్ట్ర స్థాయిలో కా న్ఫరెన్స్ ద్వారా ఈసిఐ అధికారుల ద్వారా ఏఈఆర్ఓ లకు,సూప ర్ వైజర్లకు,మరియు బి ల్ ఓ లకు గుత్తి మున్సిపల్ ఆఫీసు యందు శిక్షణ కార్యక్రమం జరిగినదని ము న్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మి యా తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో మేనేజర్ రాంబాబు,టిపి యస్ మారుతి ప్రసాద్,మున్సిప ల్ అధికారులు,సిబ్బంది పాల్గొ న్నారు.

# జవహర్ లాల్ నెహ్రూ జయంతి



**గుత్తి, సూర్య వాస్తవం, నవంబర్ 14:** గుత్తి పట్టణంలో భారత తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్ లా ల్ నెహ్రూ 136వ జయంతి పెన్షన ర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అ బూబాకర్,కోశాధికారి జెన్నే కుల్లా యిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పండి ట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర ప టానికి అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ,కోశాధికారి జెన్నే కుల్లా యిబాబు పూల మాల వేసి నివా ళు లర్పించారు.ఈకార్యక్రమంలో వెంకట సుబ్బమ్మ మాట్లాడుతూ ఈయన భారత తొలి ప్రధాని,భా రత స్వాతంత్ర్య పోరాట నాయకు డు.పండిట్ జీగా ప్రాచుర్యం పొం దిన ఈయన రచయిత పండితు లు చరిత్ర కారుడు భారత రాజకీ యాలలో శక్తి వంత మైన నెహ్రూ, గాంధీ కుటుంబానికి ఈయనే మూల పురుషుడు.ఈయన సు సంపన్నమైన కుటుంబం లో జ న్మించారు.ఈయన తల్లిదండ్రు లకు తొలి సంతానం కావడంతో బాల్యం ముద్దు పాల నడుమ అ తి గారాబంగా సాగింది.ఈయన కొద్ది రోజులుగా బయట పాఠశాల కు పంపారు.తరువాత కొద్ది రోజు లు ఇంటిలోనే ప్రవేటుగా చదివిం చారు.ఈయనకు చిన్న పిల్లలు అంటే చాలా ఇష్టం.అందుకే ఆయ న జయంతి ని బాలల దినోత్సవం గా జరుపుకుంటారు.అని కోశాధి కారి జెన్నే కుల్లాయిబాబు తెలిపా రు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అబూబాకర్,వైస్ ప్రెసిడెంట్ షైక్షా వలి,సెక్రెటరీ రామ్మోహన్,కోశాధి కారి జెన్నే కుల్లాయిబాబు,వెంకట సుబ్బమ్మ, ఈశ్వరమ్మ, విజయ ల క్ష్మి,నారాయణరెడ్డి, గోవిందప్ప,నా రాయణ శెట్టి,లక్ష్మి నారాయణరె డ్డి,చెన్నారెడ్డి,దేవదాస్,హస్సన్ అ హమ్మద్,శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేద్దాం

**డోన్- సూర్య వాస్తవం, నవంబర్ 14:** కళ్యాణ్ దుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆధ్వర్యంలో అబ్జర్వర్ నాగేశ్వరరావు, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. మండల కమిటీ, క్లస్టర్ కమిటీ, బూత్ కమిటీలు, యూనిట్ కమిటీలతో ప్రమాణ స్వీకార కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవాన్ని పండుగ వాతావరణంల నిర్వహించాలని, ప్రతి కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలను కాపాడుతూ ప్రజలకు సేవ చేయాలన్న నిబద్ధతతో ఉండాలని, అప్పుడే పార్టీ కేడర్‌లో నూతన ఉత్సాహం రేకెత్తి, బలమైన సంస్థాగత నిర్మాణానికి దోహదం చేస్తుందని, కొత్త కమిటీలతో తెలుగుదేశం పార్టీ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలపడుతోందని, దాని ద్వారా మన కేడర్‌లో ఐక్యత, ఉత్సాహం, నిబద్ధతకు ప్రతీక అని ఈ సందర్భంగా తెలియజేశారు.



## విద్యుత్ శక్తి పొదుపు ఎంతో అవసరం

**లక్కిరెడ్డిపల్లి సూర్య వాస్తవం నవంబర్ 14 :** ప్రతి ఒక్కరూ విద్యుత్ శక్తి పొదుపు చేయడం ఎంతో అవసరమని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ లో భాగంగా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం చౌటపల్లి లో విద్యుత్ పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శక్తి సంరక్షణ పొదుపు మానవాళికి ఎంతో అవసరం ఉన్నారు.ట్యూబ్లైట్లు ఫ్యాన్ బల్బు అవసరం మేరకే వాడుకోవాలని అవసరం లేనప్పుడు స్విచ్ ఆఫ్ చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. సోలార్ ప్యానల్స్ బిగించుకోవడం ద్వారా విద్యుత్తు పొదుపుతో పాటు బిల్లు కూడా తగ్గుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వరాల రమేష్ ఉపాధ్యాయులు నరేష్ నాగయ్య ఎన్ హెచ్ ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.



# అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ సేవలు అమూల్యం

- మిల్క్ బ్యాంక్ కు ఆటోక్లేవ్ బిన్ బహూకరణ
- దాత డాక్టర్ జగదీశ్ ను అభినందించిన డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత

**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం, నవంబర్ 14:** రాష్ట్రంలోనే విజయవంతంగా అమలవుతున్న అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఏర్పాటు చేసిన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ అందిస్తున్న సేవలు అమూల్యమని పాథాలజీ విభాగం డాక్టర్ జగదీశ్ అన్నారు. డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలత ఆధ్వర్యంలో అనతికాలంలోనే ఇక్కడి మదర్స్ మిల్క్ బ్యాంక్ లక్ష్యానికి మించి పాలను సేకరించి నవజాత శిశువులకు, పాలు లేని శిశువులకు అందిస్తుండడం గొప్ప కార్యంగా ఆయన పేర్కొన్నారు. అందుకు తనవంతు సాయంగా మిల్క్ బ్యాంక్ కు ఏదో ఒక సాయం చేయాలని భావించినట్లు తెలిపారు. మిల్క్ బ్యాంక్ కు ఉపయోగపడే స్టెరిలైజేషన్ చేసిన ఫీడింగ్ బాటిళ్లను నిల్వ చేసే ఆటోక్లేవ్ బిన్ ను ఇవ్వాలని నిర్ణయించి బహూకరిస్తున్నట్లు వివరించారు. పాలు లేని శిశువుల ఆకలిబాధ తీర్చే బృహత్ కార్యాన్ని తన భుజస్కందాలపై వేసుకున్న డాక్టర్ హేమలతకు ఆయన రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. మిల్క్ బ్యాంక్ ప్రారంభించినప్పటి నుంచి ఏ ఒక్క రోజు కూడా పాల కొరత రాకుండా చూసుకోవడంతో పాటు తల్లులకు అవగాహన కల్పిస్తూ.. శిశువుల సంపూర్ణ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతగా దోహదపడుతాయో వివరిస్తూ చైతన్యం తీసుకురావడం అంత ఆషామాషీ కాదన్నారు. కొందరు తల్లులు ఆర్థిక ఇబ్బందులతో ఆస్పత్రికి వచ్చి పాలు ఇవ్వలేమని చెబితే ఎంత దూరమైన సరే తన సొంత కారులో, సొంత ఖర్చులతో వెళ్లి, పాలు సేకరిస్తున్న డిప్యూటీ ఆర్.ఎం.ఓ డాక్టర్ హేమలత కృషిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.



RNI NO : APTEL/25/A0239
http://www.suryavastavam.in

## ఏపీతో సహా వివిధ రాష్ట్రాలలోనూ

# కిడ్నీల రాకెట్ ముఠాకు లింకులు..

- తీగ లాగితే కదులుతున్న దండు పాళ్యం డొంక
- కిడ్నీలు పోగొట్టు కున్నది ఎక్కడివారు..? అమర్చుకున్నది ఎవరు..?
- డబ్బు ఎరచూపి అమాయకుల కిడ్నీలు దొంగలించారని పుకార్లు
- డయాలసిస్ కేంద్రాలతో ముడిపడి సాగుతున్న కిడ్నీల వ్యాపారం
- మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా రాకెట్..




**మదనపల్లె సూర్య వాస్తవం:** రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా నడిచిన కిడ్నీల రాకెట్ ముఠా చేతిలో కిడ్నీలు పోగొట్టు కున్నది ఎవరూ..? ఎక్కడివారు..? ఆ కిడ్నీలతో లబ్ది పొందినది ఎవరూ..? ఎక్కడెక్కడి వారు..? వారిలో అమాయక మహిళలు, పురుషులు, ఆనాధలు ఇంకెందరు ఉన్నారో..? లబ్ధి పొందిన వారి వివరాలను దేవశిరోమణి, పద్మాంజలి, రమేష్ బాబు లు బయట పెట్టకపోవడంతో గోప్యత దేనికి సంకేత మనేది లక్షల మంది మదిని తొలసేస్తున్న ప్రశ్నకు బదులెవరిస్తారు. కిడ్నీ రాకెట్ ముఠా చేతిలో విశాఖపట్నం, ఆనందపురం మండలం, బొడ్డు పాల్యంకు చెందిన సాడి కృష్ణ భార్య యమున(29)ని అదే ప్రాంతానికి చెందిన సూరిబాబు పెళ్లి పద్మ, కాకర్ల సత్య "వలపు వల" విసిరి పిక్నిక్ పేరుతో మదనపల్లెకు తీసుకొచ్చారని పోలీసులు నిర్ధారించారు. అర్థ రాత్రి వేల ఆస్పత్రికి స్ట్రీట్ గా తీసుకెళ్లి అడ్మిట్ చేయడానికి ముందుగా వేసుకున్న పథకమే కావచ్చని అనుమానం వ్యక్తం అవుతోంది. యమున కిడ్నీని దొంగలించాక చనిపోయిన ఆమె శవాన్ని ఎక్కడ దాచేశారో కూడా అంతు చిక్కడం లేదు.

### కిడ్నీ రాకెట్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన యమున డోనరే కాదు..!

కిడ్నీ రాకెట్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన యమున డోనరే కాదని తేలసింది. ఆమెను కిడ్నీ రాకెట్లో కీలక పాత్ర పోషిస్తున్న పెళ్లి పద్మ, కాకర్ల సత్య, సూరి బాబుతో "వలపు వల" వేసి ఊబిలోకి లాక్కున్నట్లు తెలిసింది. అనుకున్నట్లుగానే పథకం ప్రకారం పిక్నిక్ పేరుతో ఈ నెల 6న అరకు వెళుతున్నట్లు యమున ఇంట్లో చెప్పించి, మంచిగా చూస్తూ సపర్యాలు చేసి ఆమెకు మరింత సన్నిహితంగా ముఠా సభ్యులు దగ్గరయ్యారు. మదనపల్లి కు శనివారం తీసుకొచ్చి అర్ధరాత్రి 2 గంటల వేళ గ్లోబల్ ఆసుపత్రికి తీసుకెళ్లి అక్కడ అదే రోజు రాత్రే ఆపరేషన్ చేసి యమున కిడ్నీ దొంగలించారని సమాచారం. నరం కట్ అవడంతో రక్తం అధికంగా పోయి చనిపోయిందని తెలిసింది. ఒకవైపున మాత్రమే ఆపరేషన్ చేసి ఒకే కిడ్నీ తీశారని వైద్యులు అనుమానిస్తూ నివేదిక ఇచ్చారని పోలీసులు చెబుతున్నారు. ఒక కిడ్నీ తీస్తే యమునా ఎందుకు చని పోయిందని యమునా తో సన్నిహితంగా నటించిన సూరి బాబు కిడ్నీ రాకెట్ లోనే కీలక సూత్ర, పాత్రధారులు పెళ్లి పద్మ కాకర్ల సత్య ను నిలదీయడంతో తిరుపతిలో వీరి వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కిడ్నీ రాకెట్ వ్యవహారం బట్ట బయలు అయింది.

### గ్లోబల్ ఆస్పత్రిలోని సీసీ కెమెరాల ఆధారాలే కీలకం

గ్లోబల్ ఆస్పత్రి ముందు, లోపల వివిధ ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల డేటాతో పోలీసులు ముందడుగు వేస్తారో లేక పట్టుబడ్డ నిన్ఫితులు ఇచ్చే సమాచారం దర్యాప్తును కొనసాగిస్తారో పోలీసులకు సవాలుగా మారిన కిడ్నీల రాకెట్

కిడ్నీ ఆపరేషన్ చేయడానికి డాక్టర్లు అప్పటికప్పుడే రావడం సాధ్యమా..? పథకం ప్రకారమే కిడ్నీలు దొంగలించారా..? దీని వెనక ఆంతర్యం ఏమిటి?

ఒక కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ జరగాలి అంటే అధునాతన టెక్నాలజీ కలిగిన వైద్య పరికరాలు, అపార అనుభవం కలిగిన వైద్యుల బృందం ఉండాలి. యమున కిడ్నీ శనివారం అర్ధరాత్రి తొలగించడం. నిమిషాల వ్యవధిలోనే ఆమె చనిపోవడం, ఆ కిడ్నీతో ముఠాలోని వైద్యుల బృందం బెంగళూరు మీదుగా గోవాకు తీసుకు వెళ్లిపోవడం, డబ్బులు పంపిణీ అన్ని చకచకా అదే రోజే జరిగిపోయాయని తెలిసింది. అయితే ఇదంతా నిమిషాల వ్యవధిలో కిడ్నీ తొలగించడం, దొంగలించడం జరిగిందంటే రాకెట్ లోని ముఠా పథకం ప్రకారం ముందుగానే డాక్టర్ల బృందాన్ని రప్పించుకుని యమునా కిడ్నీలు తొలగించారని తేటతెల్లం అవుతోంది. ఆమె చనిపోయిన రెండు రోజులు యమున మృతదేహాన్ని ఎక్కడ ఉంచారు అన్నది లక్షల మంది మదిలో మెదులు తున్న ప్రశ్న.. పోలీసులకు సైతం ఆ రహస్యాన్ని బయటకి పొక్కనివ్వకుండా ఎంక్వయిరీకి వచ్చిన డిసిహెచ్ఎస్ తదితర అధికారులు, పోలీసులు గోప్యత పాటించడం వెనక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### దొంగే.. దొంగ.. దొంగా అని అరిచినట్లు వైద్యం బృందం విచారణ పై అన్నీ అనుమానలే

దొంగే దొంగ.. దొంగా.. అని అరచినట్లు సుధీర్ఘకాలం అస్పత్రుల్లో కలసి పనిచేసిన అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్, కిడ్నీ రాకెట్లో ఏ1ముద్దాయి అయిన డా.ఆంజనేయులు కేసు విచారణ అసలు దోషులుగా చేర్చాల్సిన వారితో చేయిస్తు నీరు కారుస్తున్నట్లు చర్చ సాగుతోంది. జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ డెమో దేవ శిరోమణి, చిత్తూరు డీసీహెచ్ఎస్ పద్మాంజలిదేవి, డిప్యూటీ డీఎంహెచ్ రమేష్ బాబుతో విచారణ చేయించ కుండా, ఆ కేసులో వీరిని చేర్చాలని సిపిఐ డిమాండ్ చేసింది. విచారణ అధికారులు అందరూ సర్వీసు మొత్తం సొంత జిల్లాలోనే పూర్తిచేసిన వారు నిందితుడు ఆంజనేయులుతో సన్నిహిత సంబంధాలు ఉన్నవారే కావడంతో విచారణ పారదర్శకంగా సాగదని పలువురు ఆరోపిస్తున్నారు.

### కేసు తారుమారు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు

కిడ్నీ రాకెట్ లోని ముఠా ను పట్టుకోవడానికి పోలీసులు బృందాలుగా ఏర్పడి, ఒకవైపు దర్యాప్తు కొనసాగిస్తూ అనుమానితులను మదనపల్లి తీసుకువస్తున్నారు. అయితే ఇప్పటికే ఆధారాలు చెరిపేసిన కిడ్నీ రాకెట్ లోని బృందం బాగోతం బయటపడినప్పటికీ ఆ ఆసుపత్రి యాజమాన్యంలోని డాక్టర్ ఆంజనేయులు మినహా వైద్యుల బృందం పై ఎలాంటి కేసులు నమోదు చేయక పోవడంతో పోలీసుల దర్యాప్తు తీరుపై పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### కిడ్నీ రాకెట్ లో మూలాలను గుర్తించడంలో విఫలం

రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా సాగిన కిడ్నీ రాకెట్ లో ని మూలాలను గుర్తించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని పలు ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం ఆరోపించారు. నిజా నిజాలను నిగ్గు తేల్చడానికి చిన్నపాటి వ్యక్తులను మాత్రమే పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నట్లు వినికిడి. కిడ్నీ రాకెట్ లో అసలు సిసలైన దొంగల ముఠాను పట్టుకోలేక పోతున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. కిడ్నీ రాకెట్ ముఠా వ్యవహారం విశాఖ నుండి విజయవాడ, తిరుపతి, మదనపల్లె, బెంగుళూరు, గోవా వరకు ఉందంటే ఈ రాకెట్ లో సూత్ర, పాత్రధారులు వివిధ రాష్ట్రాల్లో మానవ అవయవాల అక్రమ రవాణా చేసే హేమా హేమీలై ఉంటారనేది తేటతెల్లం. లోకల్ గా ఉన్న పోలీసులతో దర్యాప్తును కొనసాగిస్తే కేసును చేదించలేరని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# రాజీవ్ కాలనీలో ఘనంగా బాలల దినోత్సవం

## - హాజరైన సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మి

**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 14:** గోరంట్ల పట్టణం లోని రాజీవ్ కాలనీలో గల అంగన్వాడి కేంద్రం లో సిడిపిఓ డాక్టర్ శాంత లక్ష్మి ఆధ్వర్యంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి అధ్యక్షతన చిల్డ్రన్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో భాగంగా రాజీవ్ కాలనీలోని అంగన్వాడి సెంటర్లో తల్లుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో శాంత లక్ష్మి మాట్లాడుతూ పిల్లలు తల్లులకు చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ పిల్లల ను ఐదు సంవత్సరాల వరకు చాలా జాగ్రత్తగా చూసుకోవాలని ఈ వయసులో పిల్లలకు చాలా ఏకాగ్రత, నేర్చుకునే శక్తి , గ్రహణ శక్తి ఎక్కువగా ఉంటుందని ఈ వయసులో పిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి తల్లులు ప్రముఖ పాత్ర పోషించాలని ఈ వయసులోనే పిల్లల మెదడు 80% నిర్మాణం అవుతుందని తెలియజేశారు. అందువలన పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించి వారిని శారీరకంగా ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పాటు అందించాలని సూచించారు.

పిల్లలకు బిస్కెట్లు చాక్లెట్లు ఫాస్ట్ ఫుడ్స్ పెట్టకూడదని పండ్లు కూరగాయలు చిరుధాన్యాలు పప్పు దినుసులు వాటితో తయారు చేసిన వంటలు తాజాగా పెట్టాలని సూచించారు .వారిని బాగా ఆటలాడించాలని



వారితో తల్లులు బాగా కబుర్లు చెప్పాలని సూచించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వరకు పిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపాలని అక్కడ జరిగే కార్యక్రమాల వల్ల పిల్లలు మానసికంగా కూడా అభివృద్ధి సాధిస్తారని తెలియజేశారు. అలాగే ఈ మాసం అంతర్జాతీయ దత్తత మాసం అని దీనిపై కూడా సిడిపిఓ తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలను అమ్మడం కానీ కొనడం గాని నేరమని పిల్లలు లేని తల్లి దండ్రులు ప్రభుత్వం నుండి దత్తత తీసుకోవచ్చని దీనికోసం సి ఏ ఆర్ ఏ వెబ్సైట్లో అప్లై చేసుకోవచ్చని తెలియజేశారు .దీనికి కావలసిన అర్హతల ను , విధి విధానాలను తల్లులకు తెలియజేశారు. తల్లుల తో చర్చించారు, పిల్లలకు ,తల్లులకు పండ్లు పంచి పెట్టారు. అంగన్వాడి టీచర్లు లక్ష్మి ,మనోహరి సహాయకురాలు సునీత పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా ఎదగాలి



**తనకల్లు నవంబర్ 14, సూర్య వాస్తవం:** శ్రీ సత్య సాయి జిల్లా మండల పరిధిలోని కోక్కంటి జడ్పీ హైస్కూల్ నందు ఘనంగా బాల దినోత్సవం భాగంగాచెట్లు నాటే కార్యక్రమం నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా ఎదగాలని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ చాచాజీ కి పిల్లలంటే ఎంతో ఇష్టంగా భావించేవారు అని ఆయన పుట్టినరోజున బాలల దినోత్సవం గా జరుపుకుంటు న్నామని ఆయన అన్నారు. అనంతరం హైస్కూల్లో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 72 వ సహకార సంఘం వారోత్సవాలు



**అన్నమయ్య బ్యూరో సూర్య వాస్తవం నవంబర్ 14 :** 72 వ సహకార వారోత్సవాలలో భాగంగా మొదటిరోజు శుక్రవారం మట్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సంఘ ఛైర్పర్సన్ అప్పలసాని. నాగ రాజనాయుడు , జిల్లా సహకారశాఖధికారి బి. గురుప్రకాష్ సహకార జెండాను ఎగురవేశారు. ఈ సందర్భముగా జిల్లా సహకార శాఖ అధికారి గురుప్రకాష్ మాట్లాడుతూ దేశంలో సహకార ఉద్యమానికి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆధ్యుడని . ప్రతి సంవత్సరము పుట్టినరోజా నవంబర్ 14 న సహకారవారో త్సవాలు అన్ని సహకార సంఘారీలలో ఈ ఉత్సవాలు జరుపుతారని తెలిపారు.సంస్థ ఛైర్ పర్సన్ %ూ%. నాగరాజు నాయుడు ముట్లాడుతూ మల్ల సహకార సంఘం ఇప్పటి వరకు 294 మంది రైతులకు 3-10 కోట్ల పంటరునాలు 366 మంది రైతులకు 12-5, కోట్ల దీర్ఘకాలిక రుణాలు మంజూరు, చేశామని. ఇంకనూ అర్హులైన రైతులకు రుణాలు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా నిరుద్యోగులకు మరియు సహకార సిబ్బందికి ప్రతి సంవత్సరము శిక్షణా తరగతులు నిర్వమస్తామని నిరుద్యోగ మువత సహకార శిక్షణ 6 నెలల పాటు పొందిన తర్వాత వారికి సమస్త తరపున సర్టిఫికెట్లో అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘసభ్యులు . అంజి నెయిల . వెంకటరమణ, సబ్ దివిజనల్ సహకాల్ శాఖధికారి. హబీబుల్లు, సీఈవో జాఫర్ వలి, సనివుర్ ఇన్ స్పెక్టర్ శివ ప్రసాద్, సూపర్ వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**గాండ్లపెంట, నవంబర్ 14, సూర్య వాస్తవం:** గాండ్లపెంట మండలంలోని గజ్జలవారిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలలో మండల విద్యాధికారి శ్రీకృష్ణ నాయక్ గారు పాల్గొనడం జరిగింది పిల్లలందరికీ చాచా నెహ్రూ గురించి వివరించారు పిల్లలందరూ ఉన్నతంగా ఆలోచించి మంచి భవిష్యత్తుకు నిర్మించుకోవాలని తెలియజేశారు పిల్లలందరికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి విద్యార్థులందరికీ తినిపించడం జరిగింది. అలాగే పిల్లలకు పాఠశాల ఉపాధ్యాయుడు షబ్బీర్ బాషా ద్వారా పెన్నులు మరియు పెన్సిల్లు పంపిణీ చేశారు. అదేవిధంగా గాండ్లపెంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# బిజెపి నాయకుల సంబరాలు



**గోరంట్ల, సూర్య వాస్తవం నవంబర్ 14:** బీహార్ ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో ఎన్డీఏ కూటమికి బీహార్ ప్రజలు అద్భుతమైన మెజార్టీ ఇచ్చిన సందర్భంగా గోరంట్ల మండలంలో శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ నాయకత్వంలో పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద బాణా సంచాల పేల్చి స్వీట్లు పంచారు,వారు మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో అభివృద్ధి ప్రజల్లో వారి నాయకత్వంపై ప్రజలు ఆకాశిస్తున్నారని బీహార్ బీహార్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అందుకు బీహార్ ప్రజలకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మేదర శ్రీనివాసులు, శంకర్ రెడ్డి, పూల గంగాధర్, కిజిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్, లక్ష్మీదేవి, పార్వతి బాయి, బాలకృష్ణ, వెంకటాచలం, లక్ష్మీనరసు ,కాచర్ల హరీష్, నరేష్, జెకె జగన్ మోహన్ వడల చంద్రారెడ్డి, కుర్రు ఆంజనేయులు, కొత్తిమీర వెంకటేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కదిరి సెయింట్ థామస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**కదిరి సూర్య వాస్తవం నవంబర్ 14:** పట్టణంలోని కాలేజీ సర్కిల్ లో ఉన్న సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రిన్సిపల్ షబ్బీర్, పాఠశాల అకాడమిక్ ప్రిన్సిపల్ పద్మజ, పర్యవేక్షణలో ఆహ్లాదకరంగా, సంతోషకరమైన వాతావరణం లో విద్యార్థిని ,విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, చాచా నెహ్రూ వేషధారణలతో ఎంతగానో అలరించారు, విద్యార్థి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్య, ప్రదర్శనలు ఇచ్చారు, అనంతరం చిన్నారుల ఆట,పాటలు ఎంతగానో అలరించాయి చిన్నారుల సైతం తమ ఆటపాటలతో తల్లిదండ్రులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఆనంద డోలికల్లో ముంచేత్తారు అనంతరం ప్రిన్సిపల్, అకాడమిక్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల తో కూడిన విద్యను అభ్యసిస్తున్నామని తెలిపారు, రానున్న పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరంగంలో విద్యార్థిని విద్యార్థులు రాణించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే ధ్యేయంగా మా సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ధేయమని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో సాంబశివరెడ్డి, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

## బస్టాండ్, రైల్వేస్టేషన్ తదితర ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు



**నెల్లూరు సూర్య వాస్తవం నవంబర్ 14:** ఢిల్లీ లో జరిగిన దాడుల నేపథ్యంలో, జిల్లాలో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టిన యస్. పి. జిల్లా యస్.పి. ఆదేశాలు మేరకు పోలీస్ అధికారుల మరియు సిబ్బంది తో కలిసి అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, పబ్లిక్ గ్యాదరింగ్ ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు జరుపుతున్నారు.బహిరంగ ప్రదేశాల్లో తెలియని వ్యక్తులిచ్చే సామాన్లు, బ్యాగులు, కవర్లు స్వీకరించకండి.ఎటువంటి అనుమానం ఉన్నా కూడా ఆందోళన చెందకుండా, వెంటనే పోలీసులను సంప్రదించండి.ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించడం ద్వారా ఇలాంటి అవాంఛనీయ ఘటనలను నిరోధించవచ్చు.ప్రజలలో అప్రమత్తత మరియు అవగాహన ఎంత ఎక్కువగా ఉంటే, భద్రతా వాతావరణం అంత బలపడుతుంది. పోలీసులకు సహకారం అందించాలని ప్రజలను కోరుతున్నాము. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా వస్తువులు కనపడితే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ 112 కు లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# ప్రతి సమస్యకు కార్యాచరణే లక్ష్యం

## ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ





**పెళ్లకూరు, సూర్య వాస్తవం, నవంబర్ 14:** పెళ్లకూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో ప్రజల సమస్యలను స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, ప్రజలకు ఇచ్చిన ప్రతి అర్జీకి రెండు వారాల్లోపు పరిష్కారం అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రజా సమస్యలపై వేగవంతమైన చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలవ్యాప్తంగా ప్రజల నుండి 50కి పైగా అర్జీలు అందాయని, వాటిలో అధికంగా భూ సమస్యలు ఉన్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యపరిచిన సిజేఎఫ్ భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు ప్రతి గ్రామంలో సర్వే నిర్వహించి అర్హులైన నిరుపేదలకు భూములు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది కొరతపై మండలంలోని శాఖలన్నీ సమగ్ర నివేదిక సమర్పిస్తే, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో 1400 పక్కా గృహాల నిర్మాణం పూర్తి కాగా, గృహప్రవేశాలు కూడా జరిగినట్లు వెల్లడించారు. ప్రతి గ్రామంలో అధికారులు పర్యటించి ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. ఇకపై ప్రతి మండల కేంద్రంలో క్రమం తప్పకుండా ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు వినిపిస్తూ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 2029 ఎన్నికల ప్రచారానికి వెళ్లేలోపు ప్రజల అవసరమైన పనులన్నిటినీ పూర్తి చేసి సమస్యలేనటువంటి నియోజకవర్గంగా నిలిపేదమే ముఖ్యమంత్రిగారి సంకల్పమని తెలిపారు. తరువాత బాలల దినోత్సవం సందర్భంగా పెళ్లకూరు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. బాలల దినోత్సవ ప్రాముఖ్యతపై విద్యార్థులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏ యం సి చైర్మన్, సూళ్లూరుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో ప్రమీల రాణి, ఎస్ఐ కె. నాగరాజు, మండల పార్టీ కన్వీనర్ సంచి కృష్ణయ్య, దామెర్ల ప్రసాద్ నాయుడు, సీనియర్ టీడీపీ నాయకులు పేరం రమేష్ నాయుడు, కందమూడి శివకుమార్, బీజేపీ నాయకుడు నరేందర్ రెడ్డి, కె.వి. నాయుడు, రాకేష్ రెడ్డి, చైతన్య కృష్ణారెడ్డి, పోలయ్య, సురేష్, కురిమేటి ఉదయ్ కుమార్, ఉచ్చూరు ప్రసాద్ రెడ్డి, నూతలపాటి ప్రసాద్ నాయుడు, బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి, వేణు రెడ్డి, నరేంద్ర పాలచ్చురు, నరేందర్ యాదవ్, చంద్ర, రవి, కోటా రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాధ్యతతో ముందుకు సాగాలి

## - నెలవల విజయశ్రీ



**పెళ్లకూరు, సూర్య వాస్తవం, నవంబర్ 14:** బాలల దినోత్సవం సందర్భంగా పెళ్లకూరు ప్రభుత్వ హైస్కూల్‌లో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. "నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులు" అన్న పండిట్ జవహర్లాల్ నెహ్రూ మాటలను స్మరించు కుంటూ, ఉపాధ్యాయులు విద్యార్థులను సద్బుద్ధి, క్రమశిక్షణ, విలువలతో తీర్చిదిద్దాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సమకూరుస్తున్న విద్యా సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని, కృషితో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. "మీ ప్రతిభతో పాఠశాలకు, గ్రామానికి గౌరవం తీసుకురండి" అని ప్రోత్సహించారు. తరువాత విద్యార్థులకు పుస్తకాలు, విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్, పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య, నాయకులు రమేష్ నాయుడు, చైతన్య కృష్ణారెడ్డి, కే. శివకుమార్, పలువురు టిడిపి నాయకులు, ఎంపీడీవో ప్రమీల రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలల్లో క్రమశిక్షణే భవిష్యత్తుకు బలమైన పునాది

## పుదూరు ప్రభుత్వ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు



**నాయుడుపేట, సూర్యా వాస్తవం, నవంబర్ 14:** విద్యార్థులు వ్యక్తిగత క్రమశిక్షణను అలవరుచుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పుదూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కె. కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను పుదూరు ప్రభుత్వ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు టి. శివ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కె. కృష్ణయ్య విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని, తమ విజయాలతో తల్లిదండ్రులు, గురువుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. సేవాభావం, వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ వంటి విలువలే భావి భారత పౌరులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని తెలిపారు. తరువాత రాష్ట్రస్థాయి టెన్నికాయిట్స్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు, విద్యార్థినులకు ప్రోత్సాహక సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అల్పాహారం పంపిణీ



**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం, నవంబర్ 14 :** బాలల దినోత్సవంను పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్లోబల్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ దాక్షాయని ఆధ్వర్యంలో శుక్రవారం కడప రాయచోటి జాతీయ రహదారిలో ఉన్నటువంటి ప్రేమాలయంలోని వృద్ధులకు విద్యార్థులు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ దాక్షాయని మాట్లాడుతూ సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటుచేసిన గ్లోబల్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హోంగార్డు కుటుంబానికి
## రూ.30 లక్షల ప్రమాద బీమా



**అన్నమయ్య బ్యూరో, సూర్య వాస్తవం నవంబర్ 14:** మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తూ ఆగస్టు 18 వ తేదీన ముదివేడు క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు బి.ఈశ్వర్ నాయక్ (హెచ్.జి 323) కుటుంబానికి రూ. 30,00,000 ప్రమాద బీమా మొత్తాన్ని చెక్కు రూపంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో హోంగార్డ్ సతీమణి బి .లక్ష్మిబాయి గారికి శుక్రవారం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హోంగార్డు కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకితభావంతో విధులు నిర్వర్తించే హోంగార్డు రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందడం బాధాకరమన్నారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ యం.శ్రీనివాసులు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం.పెద్దయ్య, యాక్సిస్ బ్యాంకు ప్రతినిధులు. కౌంటర్ హెడ్ ప్రదీప్, మదనపల్లి బ్రాంచ్ మేనేజర్ అబ్దుల్ రవూఫ్, గవర్నమెంట్ ఆర్ఎం రాజేష్, శాలరీ అకౌంట్ మేనేజర్ హరినాథ్, హోంగార్డు ఇంచార్జి ఆర్ఎస్ఐ శ్రీను, ఏఆర్ఎస్ఐ, బాలాజీ, హెచ్ 1 క్లర్క్ గణేష్, పలువురు హోంగార్డ్స్ సిబ్బంది మరియు బాధితుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోగా రామకృష్ణ
## బాధ్యతల స్వీకరణ



**గాండ్లపెంట నవంబర్ 14 సూర్య వాస్తవం:** గాండ్లపెంట మండలం నూతన ఎంపీడీవో గా శుక్రవారం రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈయన నల్లచెరువు మండలంలో ఏవోగా పనిచేసే పదోన్నతి మీద గాండ్లపెంట మండల ఎంపీడీవో గా రామకృష్ణ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు నీటి సమస్య మరే ఇతర సమస్యలైనా కూడా తమ దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలియజేశారు.

## ఘనంగా 72 వ
## అఖిల భారత సహకార వారోత్సవాలు



**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 14:** గోరంట్ల పట్టణం లోని ప్రాథమిక సహకార పరపతి సంఘము లిమిటెడ్ డి.నెంబర్-303 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సహకార సంఘం అభివృద్ధి కి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు,అలాగే వాణిజ్య బ్యాంకులకు పోటీగా రైతులకు అన్ని రకాల రుణాలు మంజూరు చేయడం జరుగు తుందన్నారు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో గోరంట్ల సహకార సంఘం చైర్మన్ సి. గోపాల్ రెడ్డి, పూల గంగాధర్ (పర్సన్ ), నబి రసూల్ (పర్సన్) బిసి సెల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, గిరిధర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ మెంబర్ అజ్మతుల్ల, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, మరియు ఫస్ట్ బ్లాక్ వార్డ్ మెంబర్ ఆగిశం నాగరాజు, రాజారెడ్డి, ఎస్ డి ఎస్ ఎల్ ఓ నారాయణ మూర్తి నాయక్, బ్రాంచ్ మేనేజర్ వెంకటాచలం, అసిస్టెంట్ మేనేజర్ స్. గోవింద రెడ్డి, వెంకటేష్ ఉస్మాన్ టిడిపి నాయకులు మరియు సొసైటీ రైతు లు పాల్గొన్నారు యశోద, సి ఈ ఓ డి. జగన్మోహన్ రెడ్డి ఇతర సంఘాల సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# అక్రమ కేసుల కొట్టివేత పై హర్షం




**శాంతి పురం సూర్య వాస్తవం నవంబర్ 14:** తెలుగు దేశం పార్టీ నేతలపై బనాయించిన అక్రమ కేసుల్లో వారిని నిర్దోషులుగా తేలుస్తూ చిత్తూరు జిల్లా కోర్టు తీర్పు ఇవ్వడం హర్షనీయమని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మూడేళ్ల క్రితం ప్రతిపక్ష నేత నారాచంద్రబాబు నాయుడు రామకుప్పం మండలం కొంగనపల్లి పంచాయతీ పర్యటనకు వచ్చారు.ఆ పర్యటనలో కొల్లుపల్లి అనే గ్రామం వద్ద జరిగిన చిన్నపాటి సంఘటనను అప్పటి జగన్ ప్రభుత్వం లోని నేతలు గోరంతల్ని కొండంతలు చేసి సుమారు 36 మంది పార్టీ నాయకులు కార్యకర్తలపై అకారణంగా నమోదు చేయించారని తెలిపారు.కాగా తమపై ఐపిసి 307 కేసును మోపారని తెలిపారు. అందులో 3 కేసుల్లో 8 మంది చిత్తూరు జైలులో నెలరోజులు శిక్ష అనుభవించారని పేర్కొన్నారు.తొలుత తమ పార్టీ యువనాయకులు నారా లోకేష్,తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 26 వ రోజున జైలులో పరామర్శించారని తెలిపారు. తన జీవితంలో ఈ సంఘటన మరువలేనిదని చెప్పారు. సదరు కేసులలో 2 కేసులు చిత్తూరు కోర్టు శుక్రవారం కొట్టివేసిందన్నారు.తుదకు తమని కోర్టు నిర్దోషులుగా ప్రకటించిందన్నారు. గత 3 సంవత్సరాలుగా కుప్పం, చిత్తూరు కోర్టుకు తిరిగామని చెప్పారు. ఈ సంతోషాని కారణమై దీనిని రాజీ చేయడానికి సహకరించిన కొంగనపల్లి చిన్నికృష్ణ, లవకుమార్, రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఈ కేసు వాదనలో సహకరించిన కుప్పం చిత్తూరు కోర్ట్ న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకొక 307 కేసు అమరావతి హై కోర్ట్ లో నడుస్తోందని దాన్నికూడా తొలగించి సహకరించాలని రాష్ట్రపార్టీ లీగల్ సెల్ న్యాయవాదుల ను కోరారు.కష్ట కాలంలో తమకు ఎల్లవేళలా తోడ్పాటు అందించి ముందుకు నడిపిస్తున్న కుప్పం నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# బీహార్‌లో మోడీజీ ప్రభంజనం

### - బీజేపీ ఘన విజయం పై హర్షం
### - సత్య సాయి జిల్లా బీజేపీ అధ్యక్షులు జి. మోహన్ శేఖర్



**గోరంట్ల, సూర్య వాస్తవం, నవంబర్ 14:** బిహార్ లో మరోసారి మోదీజీ – నితీష్ ద్వయం " ఎన్డీయే కూటమి ఘన విజయం "సాధించిందనీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ తెలిపారు, అభివృద్ధికి పట్టం కట్టిన బిహార్ ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు, కుంభ కోణాలు , దౌర్జన్యాలు అన్యాయాలు అక్రమాలు చేసి అక్రమాస్తులు కూడబెట్టిన రాజకీయ నాయకుల వారసత్వాన్ని మట్టికరిపించి అలాగే దేశం లో కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టి ఎలాగైనా అధికారం కైవసం చేసుకోవాలని తాపత్రయ పడుతున్న రాహుల్ గాంధీ సోనియా గాంధీ వారికి కనీసం వారి పార్టీ ప్రాంతీయ పార్టీల తో కూడా పోటీ పడలేక పోటీ చేసిన 95 శాతం స్థానాలలో డిపాజిట్లు గల్లంతు అయ్యాయన్నారు, అంటే ప్రజల్లో వారిపై ఉన్న వ్యతిరేకత ఎంత ఉందో తెలుస్తుందన్నారు,
అదేవిధంగా రాబోయే రోజుల్లో దక్షిణాది రాష్ట్రాలలో కూడా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు, తమిళ నాడు , కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాల్లో కూడా భవిష్యత్ లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావటం ఖాయం అన్నారు, ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సాధించిన విజయానికి ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ బీజేపీ ఎన్డీయే కూటమి నాయకత్వానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ఉమీద్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి

### మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్.జమీర్



**పొదలకూరు, సూర్య వాస్తవం నవంబర్ 14 :** వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ఉమీద్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని,వక్ఫ్ ఆస్తులను కాపాడటం ప్రతి ముతవల్లి,కమిటి సభ్యుని బాధ్యత అని మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్.జమీర్ భాషా, మత పెద్ద ముస్తాక్ మదానీ అన్నారు.గురువారం స్థానిక జామియా మసీద్ లో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జమీర్ భాషా మాట్లాడుతూ డిసెంబర్ 6 లోపు వక్ఫ్ ఆస్తుల నమోదు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఏడాదిగా పెండింగ్లో ఉన్న ఇమామ్, మౌజన్ లా గౌరవ వేతనాన్ని ఒకే దఫా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నూతనంగా అమల్లోకి వచ్చిన ఉమీద్ యాక్ట్ ప్రకారం, రాష్ట్రంలోని అన్ని వక్ఫ్ ఆస్తులు, మసీదులు, దర్గాలు, మదరసాలు, అషూరా ఖానాలు తప్పనిసరిగా డిజిటల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వక్ఫ్ సంస్థల నిర్వాహకులకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ జనాబ్ అబ్దుల్ అజీజ్ పిలుపునిచ్చినట్లు తెలిపారు. ప్రతి వక్ఫ్ సంస్థ తమ జిల్లాలోని ఇన్స్పెక్టర్ ఆడిటర్ ఆఫ్ వక్ఫ్ కార్యాలయాన్ని సంప్రదించి అవసరమైన పత్రాలతో రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. ఉమీద్ పోర్టల్ ద్వారా వక్ఫ్ ఆస్తుల వివరాలు, ఆక్వాఫ్ జాబితా, కొత్త వక్ఫ్ రిజిస్ట్రేషన్, ఆక్వాఫ్ రిజిస్టర్ నిర్వహణ, ముతవల్లి ఖాతాల సమర్పణ, ఆడిట్ రిపోర్ట్ ప్రచురణ మొదలగు వాటిపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు సమావేశం జరుగుతుందన్నారు. కావున ముస్లింలు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖాదర్ భాషా,నాయకులు నన్నే సాహేబ్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



**కుప్పం సూర్య వాస్తవం నవంబర్ 14 :** భారతదేశ మొట్టమొదటి ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతిని కుప్పం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ జయంతి వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూను ముద్దుగా చాచా నెహ్రూ అని పిలుస్తారని అన్నారు.ఆయన జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కుప్పం కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవులు గోపి కుప్పం మండల పార్టీ అధ్యక్షులు మునుస్వామి కుప్పం మున్సిపల్ అధ్యక్షులు నిజాముద్దీన్ గుడిపల్లి మండల అధ్యక్షులు నలగంపల్లి కిష్టప్ప గౌడు, శాంతిపురం మండల అధ్యక్షుడు నంజప్ప, జిల్లా కార్యదర్శి నడింపల్లి తిమ్మప్ప, ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు నాగరాజు, వడ్డేపల్లి పళని నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు ఇర్ఫాన్, కర్లగట్ట ముని రామయ్య తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (ASSOCIATE EDITOR -N.ARIF ALI ) CELL : 80740 10854